క్లుప్తంగా

బోనాల ఉత్సవానికి తరలిన నాయకులు



ఉత్సవాలకు వెళ్తున్న నాయకులు

షాద్‌నగర్: ఆషాఢమాసం పురస్కరించుకొని హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద గల శ్రీశ్రీశ్రీ కనకాల కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల ఉత్సవానికి పట్టణం నుంచి సంఘం నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షుడు నడికూడ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు పెద్దఎత్తున వాహనాల్లో తరలివెళ్లారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

మండల ప్రత్యేకాధికారి గోపీకృష్ణ

కేశంపేట: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేకాధికారి గోపీకృష్ణ సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వనమహోత్సవాన్ని సమష్టి కృషితో మండలంలో విజయవంతం చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. గ్రామాల్లో మురుగుకాల్వల్లో నిండిన చెత్తను ఎప్పటికప్పుడూ తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజాంఅలీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్య , మండల వైద్యాధికారి నిఖిత, ఏఓ శిరీష, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: ఆషాఢమాసం పురస్కరించుకొని గురువారం ఫరూఖ్‌నగర్‌లోని 12వ వార్డులో గల పోచమ్మ దేవాలయంలో సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అర్చన, అభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కానుగు అంతయ్య, ఆకుల ప్రదీప్, నంద కిషోర్, దిలీప్, కత్తి శేఖరప్ప, సుదీప్ జాదవ్, అభిలాష్, ప్రవీణ్, శివయ్య, అజయ్య, కిరణ్, రాజు, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత



లబ్ధిదారురాలికి మంజూరుపత్రం అందిస్తున్న నాయకులు

కేశంపేట: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిప్పిశెట్టి సుదర్శన్ గురువారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో 5లక్షలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన కొలతల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని ఆయన కోరారు. నాణ్యతతో ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వరూప్‌కుమార్, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రాజు, లింగం, కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ప్లాట్లను విడిపించాలని వినతి

నందిగామ: మండల పరిధిలోని మోత్కులగూడలో కబ్జాకు గురైన ప్లాట్లకు వెంటనే సర్వే చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ గ్రామస్తులు గురువారం స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మోత్కులగూడలో గత 25 ఏళ్ల క్రితం ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చిందని తెలిపారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వాటిని కబ్జా చేశాడని ఆరోపించారు. కబ్జాకు గురైన ప్లాట్లను మ్యాప్ ఆధారంగా సర్వే చేసి, గతంలో ప్లాట్లు కేటాయించిన లబ్ధిదారులకే ఇవ్వాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో గల అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల వినియోగంతో జరిగే నష్టాలను వివరించారు. విద్యార్థులు, యువత మత్తు బారినపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్య సాధనకు కృషిచేయాలని పలువురు పిలుపునిచ్చారు.



షాద్‌నగర్‌రూరల్: మాదకద్రవ్యాలతో జరిగే అనర్థాలను వివరిస్తున్న సీడీపీఓ ఉదయ, ఎస్‌ఐ ప్రణయ్



చేవెళ్ల: పోలీస్, ఐసీడీఎస్, డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో..



షాద్‌నగర్‌రూరల్: మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ విజయ్‌కుమార్



షాబాద్: బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న సీఐ కాంతారెడ్డి



కేశంపేట: కొత్తపేటలో అవగాహన ర్యాలీ



మొయినాబాద్: మొయినాబాద్‌లో మాదకద్రవ్యాల నిషేధంపై వగాహన ర్యాలీ



కొత్తూరు: జెడ్పీహెచ్‌ఎస్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ గోపాలకృష్ణ, సిబ్బంది



నందిగామ: ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, విద్యార్థులు



కొందుర్గు: మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ

బడీడు పిల్లలను స్కూల్‌లో చేర్పించాలి

ఎంఈఓ మనోహర్

షాద్‌నగర్: బడీడు పిల్లలను తల్లిదండ్రులు విధిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ మనోహర్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్‌లోని ఎస్సీ వాడ, అంబేడ్కర్ కాలనీల్లో విద్యాశాఖ అధికారులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా సర్కారు బడులకు పంపించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులను కల్పిస్తోందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యనందిస్తుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలు, నోటుబుక్స్, దుస్తులు, పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ నాగమణి, ఉపాధ్యాయులు జయశ్రీ, లక్ష్మీనారాయణ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ మనోహర్

బస్సును పునరుద్ధరించాలని వినతి



డిపో సీఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: చేవెళ్ల నియోజకవర్గంలోని కడుమూరు గ్రామానికి బస్సును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాములు కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ఆర్టీసీ డిపో సీఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో షాద్‌నగర్ డిపో నుంచి చేవెళ్ల మీదుగా కడుమూరు గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదన్నారు. కడుమూరు, తిరుమలాపూర్, మిట్టకంకల్, తిమ్మాజిగూడ, ఏట్లఎర్రవల్లి, తాళ్లపల్లి, దోస్వాడ తదితర గ్రామాల నుంచి విద్యార్థులు చదువుకునేందుకు చేవెళ్ల, షాద్‌నగర్‌కు వెళ్లేవారన్నారు. బస్సును రద్దు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో కొందరు విద్యార్థులు పాఠశాల విద్య తర్వాత ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆరోపించారు. ప్రజలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కడుమూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే సానుకూలంగా స్పందించిన డిపో సీఐ సుధాకర్ సంస్థ ఉన్నతాధికారులతో మాట్లాడి జూలై నెల నుంచి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అనంతరెడ్డి

మొయినాబాద్‌రూరల్: నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎండీ అమ్జద్ సోదరులు హాజీ, అఫీద్, తాజ్, అహ్మద్, అష్రఫ్, సమ్మద్ కలిసి స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ఆటోమోబైల్ షాపును ప్రారంభించారు. యువతీ యువకులు ఉద్యోగాలు రాలేవని నిరాశ చెందకుండా స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఆటోమోబైల్ షాపు వాహనాదారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హరిశంకర్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనంతరెడ్డి

బాల్య మిత్రుల ఔదార్యం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

ఆమనగల్లు: తమతో పాటు కలిసి చదివి, ఆడుకున్న మిత్రుడి అకాల మరణం ఆ బాల్య మిత్రులను కలచి వేసింది. ఈ క్రమంలోనే తలో చెయ్యి వేసి తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. పట్టణానికి చెందిన నారమోని మల్లేశ్ ఈ నెల 5న నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చెర్కూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గురువారం మల్లేశ్‌తో కలిసి పదో తరగతి చదివిన మిత్రులు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులో సైతం అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు శ్రీనివాస్, సురేశ్‌గౌడ్, కృష్ణయాదవ్, చెన్నకేశవులు, వెంకటేశ్, అజీం, నాగేందర్, నవీన్, శ్రీశైలం, మణిపాల్‌నాయక్, అజార్, ప్రకాశ్, శ్యాంసుందర్, శ్రీనాథ్, అల్లాజీ, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



మున్సిపల్ కమిషనర్ వెంకటేశంను సన్మానిస్తున్న నాయకులు

చేవెళ్ల: మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన కమిషనర్ వెంకటేశంను పట్టణ నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయనను శాలువాతో సన్మానించి స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.రాములు, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు జనగర్‌గౌడ్, ఆగిరెడ్డి తదితరులు ఉన్నారు.

బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే



ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఆర్డీఓ చంద్రకళ, నాయకులు

చేవెళ్ల: గోల్కొండలో గురువారం ప్రారంభమైన తొలి బోనం వేడుకల్లో నియోజకవర్గ అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదాంబిక అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, చేవెళ్ల నాయకుడు మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ నాయకుడు కుమ్మరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నియామకం



రవికుమార్‌యాదవ్‌ను అభినందిస్తున్న బర్క కృష్ణయాదవ్, నాయకులు

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని జాతీయ బీసీ సేన కార్యాలయంలో గురువారం అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీసేన ఫరూఖ్‌నగర్ మండల నూతన అధ్యక్షుడిగా రవికుమార్‌యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను బర్క కృష్ణయాదవ్ శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీసేన బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

షాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని ఎల్గొండగూడ ప్రాథమిక పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమంలో భాగంగా అత్యధిక ఎన్‌రోల్‌మెంట్ చేసినందుకు గురువారం సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోనే అత్యధిక ఎన్‌రోల్‌మెంట్ ఎల్గొండగూడ పాఠశాలలో జరిగిందన్నారు. ప్రైవేట్‌ల నుంచి 28 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం విద్యార్థులందరికీ ప్రభుత్వం పంపిణీ చేసిన నోట్‌బుక్స్ అందజేశారు. గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల దాత రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, గ్రామస్తులు యాదయ్య, బలరాం, శ్రీనివాసచారి, మురళీ, మహమూద్, శ్రీనివాస్, రవి, సతీష్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



ఎన్‌రోల్‌మెంట్ సక్సెస్‌మీట్‌లో పాల్గొన్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు

ఎంపీడీఓ సంధ్య

మొయినాబాద్‌రూరల్: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య, ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశవర్కర్లు, మండల అధికారులతో పారిశుద్ధ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మురికి కాల్వల్లో ఎప్పటికప్పుడూ చెత్తను తొలగించి, రోడ్ల పక్కన, వీధుల్లో పిచ్చిమొక్కలను తొలగించాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కార్యదర్శులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కిషన్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ సంధ్య

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు అందిస్తున్న ఎంఈఓ పురన్‌దాస్, దాత శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు సాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. మండలంలోని తంగడపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి నోట్‌బుక్స్, బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా వాటిని మండల విద్యాధికారి పురన్‌దాస్, ఉపాధ్యాయులతో కలిసి పామెన భీంభరత్ విద్యార్థులకు పంపిణీ చేశారు. దాత శ్రీకాంత్‌రెడ్డిని వారు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, గోపాల్, రాజశేఖర్, నాయకులు పెంటారెడ్డి, జాకీర్, గయాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఫయాజ్, రాజేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అనసూయ, రాంచందయ్య, మోహన్, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాంచంద్రయ్య

కేశంపేట: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాంచంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో వివిధ జీపీల్లో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఆయన మండల ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు పెండింగ్ వేతనాలను అందించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని తొలగిస్తూ జీఓ 51ని సవరించాలని కోరారు. కార్మికులు మృతి చెందితే పది లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటుగా దహన సంస్కారాలకు 30వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 8 గంటల పనిదినం పాటించాలని కోరారు. కార్యక్రమంలో రవి, పద్మమ్మ, పారేష, రోశయ్య, రాములు, బుక్షమయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్యకు వినతిపత్రం అందిస్తున్న రాంచంద్రయ్య, కార్మికులు

రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలి

మొయినాబాద్‌రూరల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం రాజకీయాలకు లొంగకుండా స్వచ్ఛందంగా రిజర్వేషన్లు అమలు చేయాలని అంబేడ్కర్ సంఘం మండల నాయకుడు బాకారం బ్యాగరి మహేందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బాకారంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్‌లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జనాభా ప్రతిపాదికన తీసుకొని అమలు చేయాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బాకారంలో ఎస్సీ రిజర్వేషన్ నోచుకోవడం లేదని ఆరోపించారు. ఎస్సీలు అధికంగా ఉన్నప్పటికీ ఈ గ్రామంలో జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్‌లు రావడం లేదన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో నాయకులు పైరవీలతో రిజర్వేషన్లు పొందాలని చూస్తున్నారని, ప్రభుత్వం దీనిపై దృష్టిసారించి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

పారిశుద్ధ్యానికి పెద్దపీట

తుర్కయంజాల్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉండడంతో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్‌రెడ్డి తెలిపారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆయన గురువారం మునగనూర్‌లోని పలు కాలనీల్లో డ్రైనేజీ లైన్‌లు, పార్కులను పరిశీలించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కంచాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, సిబ్బంది బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పైపులైన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎల్మినేడు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం సంఘ సేవకుడు, బీసీ సంఘం నాయకుడు బజారు భిక్షపతి నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. భిక్షపతి కుమార్తె దీక్షిత ఇటీవల అకాల మరణం చెందగా.. ఆమె జ్ఞాపకార్థం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంఖాల శేఖర్‌రెడ్డితో కలిసి ఆయన విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు నర్సింహ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రమణ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న నాయకులు